# 'ఎస్కీ'తో టీఎస్ఎస్సీ అవగాహన ఒప్పందం

గచ్చిబౌలి: నిరుద్యోగ యువతకు టెలికాం రంగంలో ఉచిత శిక్షణ ఇచ్చేందుకు టెలికాం సెక్టార్ స్కిల్ కౌన్సిల్(టీఎస్ఎస్సీ) గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఎస్కీ)తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. టెలికాం రంగంలోని విభిన్న అంశాలపై అవగాహన కల్పిస్తూ నిరుద్యోగ యువతకు వృత్తినైపుణ్యం పెంపొందించేందుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ఇందులో భాగంగా బుధవారం మొదటి బ్యాచ్‌కు శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్కీ డైరెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ భవిష్యతులో టెలికాం రంగంలో విస్తృతమైన ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. టీఎస్ఎస్సీ సీఈఓ ఎస్.పి.కొచ్చర్ మాట్లాడుతూ నెల రోజుల శిక్షణ అనంతరం వారికి సర్టిఫికెట్లు సైతం ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యోగ, శిక్షణా విభాగం అదనపు సంచాలకులు డా.ధర్మరాజ్, టాటా టెలీ సర్వీసెస్ సీఓఓ రామకృష్ణ, జియోస్టాట్ టెక్నాలజీస్ మేనేజింగ్ పార్టనర్ వివేక్‌రెడ్డి తదితరులున్నారు.